

సాక్షి
పల్నాడు
ఆదివారం। 22। జనవరి। 2023



పులిచింతల నీటినిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రస్తుత నీటి నిల్వ 43.2071 టీఎంసీలు. ప్రాజెక్టు ఎగువ నుంచి 1200 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 2,200 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.




సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 1,716 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. పలు కాలువలకు 1,525 క్యూసెక్కులు నీటిని వదిలారు.

కరోనా జీరో

గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా శనివారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.



న్యూస్‌రీల్

ఎంపీ నిధులతో స్టీలు బెంచీలు ఏర్పాటు



లక్ష్మీపురం (గుంటూరు పశ్చిమ): కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు అన్ని విధాల సదుపాయాలు కల్పించడం జరుగుతోందని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. గుంటూరులోని రైల్వే స్టేషన్‌లో రూ.50 లక్షల ఎంపీ నిధులతో గుంటూరు, నరసరావుపేట జిల్లాలోని 12 రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికుల సౌకర్యార్థం ప్లాట్‌ఫారంలపై స్టీల్ బెంచిలను ఏర్పాటు చేసి వాటిని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రతిపక్షాలు కూడా అంగీకరించక తప్పదన్నారు. దీనికి నిదర్శనమే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు, ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, స్మార్ట్ స్టేషన్‌ల నిర్మాణం అని తెలియజేశారు. అదే విధంగా వచ్చే ఏడాదిలోగా గుంటూరు రైల్వే స్టేషన్‌లో రూ.20 కోట్లతోనూ గుంటూరు డివిజన్‌లోని ఇతర 30స్టేషన్‌లను రూ.10 కోట్లతోనూ ఆధునికీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం గుంటూరు, పల్నాడు ప్రాంతాలకు చెందిన స్థానికుల సమస్యలను, రైల్వే స్టేషన్‌లలో ఆటోడ్రైవర్ యూనియన్‌లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూనియన్ నాయకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. డీఆర్ఎం ఆంజనేయులు, ఏడిఆర్ఎం శ్రీనివాస్, సీనియర్ డీసీఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల మున్సిపాలిటీకి జాతీయ స్కోచ్ అవార్డు

మాచర్ల: మాచర్ల మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు లభించడం గర్వకారణమని మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు పేర్కొన్నారు. ఈ అవార్డుతో జాతీయ స్థాయిలో మాచర్ల మున్సిపాలిటీ ప్రత్యేక గుర్తింపు పొందినట్లు తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం కమిషనర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆయా మున్సిపాలిటీలు అందిస్తున్న సేవలపై జాతీయ స్థాయిలో సర్వే నిర్వహించగా, మాచర్ల మున్సిపాలిటీ పారిశుద్ధ్యం నిర్వహణ, పరిశుభ్రతతో పాటు అనేక అంశాల్లో ముందు వరుసలో నిలిచినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని నాలుగు పురపాలక సంఘాలు స్కోచ్ అవార్డులకు ఎంపిక కాగా అందులో మాచర్ల మున్సిపాలిటీ ఒకటన్నారు. అవార్డు పొందడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ, జనసేనవి పగటికలలు



సాక్షి,అమరావతి: టీడీపీ, జనసేన నేతలు పగటికలలు కంటున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు. తాడేపల్లిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ నేత అయ్యన్నపాత్రుడికి మతి చెడిందని, అందువల్లే తాను కాబోయే హోంమంత్రి అంటూ కలలు కంటున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో టీడీపీ నామరూపాలు లేకుండా పోతుందన్నారు. జనసేన నాయకుడు నాగబాబు ప్యాకేజీ పెంచుకునేందుకే సరికొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నాగబాబు చెబుతున్నట్లు 40 శాతం ఓటింగ్ ఉంటే జనసేన ఒంటరిగానే పోటీ చేసి అధికారంలోకి రావొచ్చు కదా... చంద్రబాబుతో 'రాయబేరాలు' ఎందుకు... అని ప్రశ్నించారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు పూర్తిగా సీఎం వైఎస్ జగన్ ఫోబియా పట్టుకుందని, అందుకే జనసేనతో పొత్తు కోసం ఆరాటపడుతున్నారని చెప్పారు. నిస్వార్థంగా వలంటీర్లు సేవ చేస్తున్నారని, వారిపై కూడా టీడీపీ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. సీఎం జగన్ 99 శాతం హామీలను నెరవేర్చారని, తప్పకుండా మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కన్నీటి వెతలకు చెక్

- ఎమ్మెల్యే కాసు చొరవతో తీరనున్న పట్టణ వాసుల దాహార్తి
- ఇంటింటికి కృష్ణా జలాలు
- గురజాలకు రూ.8.58 కోట్లు, దాచేపల్లికి రూ.16.18 కోట్ల నిధులు



దాచేపల్లి ఏరియల్ వ్యూ

గురజాల / దాచేపల్లి: కృష్ణమ్మ చెంతనే ఉన్నప్పటికీ దాహం తీర్చుకోలేని పరిస్థితి పల్నాడు వాసులది. వేసవి వచ్చిందటే నీటి ఎద్దడితో కష్టాలు పెరుగుతాయి. కాలువలు, చెరువులు, ఎండిపోవడంతో ఇళ్లలో ఉన్న బోర్లు సైతం నీరురాక తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. సుమారుగా 1200 అడుగులు లోతుకెళ్లినా నీరు పడుతుందన్న నమ్మకం ఉండదు. నియోజకవర్గంలోని దాచేపల్లి, గురజాల నగర పంచాయతీల్లో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చొరవ చూపారు. ఎమ్మెల్యే కాసు చొరవతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయడంతో ప్రజలకు సురక్షిత నీరు అందించేందుకు మార్గం సుగమం అయింది. గతంలో మంచినీటి సమస్య ఈ రెండు పట్టణాల్లో ఎక్కువగా ఉండేది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మంచినీటి ఎద్దడి నివారణ చర్యలకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అంతేకాకుండా స్వచ్ఛమైన సురక్షితమైన తాగునీరు అందించి ప్రజలు రోగాల బారిన పడకుండా నివారణ చేపట్టారు. అనేక వ్యాధులను సురక్షితమైన నీటితోనే నివారించడం సాధ్యమవుతుందని వైద్యులు చెబుతారు. ఈ నేపథ్యంలో తన నియోజవకర్గంలోని ప్రజలు నీటి సంబంధిత వ్యాధుల బారిన పడకుండా పరిశుభ్రమైన మంచినీరు అందించేందుకు ఎమ్మెల్యే కాసు కృషి చేస్తున్నారు.

అమృత్ 2.0 పథకంలో భాగంగా..

నూతనంగా ఏర్పడిన నగర పంచాయతీలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో పల్నాడు ప్రాంతంలో ఉన్న నీటి ఎద్దడిని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి అమృత్ 2.0 పథకం ద్వారా నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేశారు. గురజాలకు మంజూరైన రూ. 8.58 కోట్ల నిధులలో కేంద్రం నుంచి రూ.4.24 కోట్లు నిధులు విడుదల కాగా, గురజాల నగర పంచాయతీ నుంచి రూ.70 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.3.64 కోట్లు మంజూరయ్యాయి. దాచేపల్లి నగర పంచాయతీకి మంజూరైన రూ.16.18 కోట్ల నిధులలో కేంద్రం నుంచి రూ.8.04 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.1.71 కోట్లు, నగర పంచాయతీ నుంచి రూ.76 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.5.67 కోట్లు మంజూరయ్యాయి.

పథకం లక్ష్యం..

ఈ నిధుల నుంచి దాచేపల్లిలో 13 కిలోమీటర్ల మేరకు గ్రావిటీ మెయిన్ లైన్ ఏర్పాటు, 20 కిలోమీటర్లు మేరకు పైపులైన్ ఏర్పాటు, 10 వేల ట్యాప్ కనెక్షన్‌లు, 3 ఎంఎల్‌డీ (30 లక్షల) కెపాసిటీ కలిగిన ఫిల్టరేషన్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు అదేవిధంగా గురజాలలో 1.6 కిలోమీటర్లు గ్రావిటీ మెయిన్ లైన్ ఏర్పాటు, 20 కిలో మీటర్లు మేరకు పైపులైన్ ఏర్పాటు, 6,213 ట్యాప్ కనెక్షన్‌లు, 5ఎంఎల్‌డీ (50లక్షల) కెపాసిటీ కలిగిన ఫిల్టరేషన్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈనెల చివరికి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌కు అప్పగించి రెండు సంవత్సరాల కాల వ్యవధిలో నగర పంచాయతీల్లో అమృత్ 2.0లక్ష్యం నెరవేరేవిధంగా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ఎమ్మెల్యే కాసు కృషి ఫలితమే...



ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేపట్టిన కృషి ఫలితమే ఈ అమృత్ 2.0. నగర పంచాయతీ పరిధిలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించారు. అమృత్ 2.0 వలన నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కాసులకు గురజాల పట్టణ ప్రజల తరఫున కృతజ్ఞతలు.

– పోలు పవన్మయి వీరారెడ్డి, గురజాల నగర పంచాయతీ చైర్‌పర్సన్

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన జలం..



ప్రతి ఇంటికి శుద్ధి చేసిన కృష్ణానది నీటిని ఇవ్వాలనే ఒక బృహత్తర లక్ష్యంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోంది. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కృషితో పట్టణంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టారు. త్వరలో పనులు ప్రారంభించి ప్రతి ఇంటికి మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడతాం.

– షేక్ మస్తాన్‌బి , దాచేపల్లి నగర పంచాయతీ చైర్‌పర్సన్

నేటి నుంచి ఎడ్ల బలప్రదర్శన పోటీలు



డీఎస్ఏ స్టేడియంలో ఏర్పాటు చేసిన బరి

నరసరావుపేట: జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సత్తెనపల్లిరోడ్డులో గల డీఎస్ఏ స్టేడియంలో ఆదివారం నుంచి ఎనిమిదిరోజులపాటు ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగుడు బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. రైతు సంబరాల్లో భాగంగా గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మెమోరియల్‌పై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీవరకు పోటీలు జరగనున్నాయి. గత మూడేళ్ల నుంచి ఈ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఒంగోలు జాతి ఎడ్లు పాల్గొని తమ బలాన్ని ప్రదర్శిస్తున్నాయి. పాలపళ్ల విభాగం నుంచి సీనియర్స్ విభాగం వరకు ఎనిమిది విభాగాలుగా నిర్వహించే పోటీల్లో మొదటి ప్రైజ్‌గా రూ.1లక్షతో పాటు ఎనిమిది విభాగాలుకు ఎనిమిది ప్రైజ్‌లు ఇవ్వనున్నారు. సీనియర్స్ విభాగంలో పాల్గొని ప్రైజ్ పొందని ప్రతి జతకు రూ.5వేలు కన్సోలేషన్ బహుమతిగా అందజేయనున్నారు. రోజుకొక ముఖ్యఅతిథులుగా ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్‌కు జిల్లా ఇన్‌చార్జి మంత్రితో పాటు జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

రైతు మేలుకు అగ్రిల్యాబ్

- ఒక్కో నియోజకవర్గంలో రూ.55 లక్షలతో ఏర్పాటు
- అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లతో ఎరువులు, పురుగు మందుల నాణ్యత పరిశీలన
- పల్నాడు జిల్లాలో ఏడు అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లు



సత్తెనపల్లిలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన అగ్రిటెస్టింగ్ ల్యాబ్

సత్తెనపల్లి: పంటల ఎదుగుదల.. చీడపీడల నివారణలో ఎరువులు, పురుగు మందులే కీలకం. పంటకు ఏదైనా తెగులు సోకినా, పురుగు పట్టినా రైతులు ఎరువుల దుకాణాలకు వెళ్లి అక్కడ వారిచ్చిన మందు తెచ్చి పొలంలో చల్లుకుంటారు. అయితే ఆ ఎరువులు, పురుగు మందుల్లో నాణ్యత ఎంత? అవి ఎంత మేరకు పని చేస్తాయనే విషయం తెలియకపోయినా, వ్యాపారులు చెప్పింది నమ్మి వాటిని రైతులు వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో రైతన్నలు నష్టపోతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితులను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికో వ్యవసాయ ప్రయోగశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. భూసార పరీక్షలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల్లో స్వచ్ఛత ప్రమాణాలను తెలుసుకునేందుకు రైతులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. వ్యాపారుల వద్ద కొనుగోలు చేసిన వాటిని ప్రయోగశాలల్లో పరీక్షలు చేయిస్తే వాటి నాణ్యత తెలుస్తుంది. ఏదైనా తేడా వస్తే వాటిని సరఫరా చేసిన కంపెనీలపై చర్యలకు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉంటుంది. మరోవైపు వ్యవసాయ శాఖ అధికారులు సైతం సదరు కంపెనీపై కేసు నమోదు చేయడానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయ ప్రయోగశాల ఏర్పాటు వల్ల ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయాల్లో కల్తీకి అడ్డుకట్టపడుతుంది.

రూ.3.85 కోట్లతో నిర్మాణాలు..

భూసారం తెలిపే మట్టి నమూనాల నుంచి రైతులు వినియోగించే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల నాణ్యతను ఈ ప్రయోగశాలల్లో పరీక్షించిన తరువాతే వాటిని ఉపయోగించేలా చర్యలు తీసుకుంటారు. దీనివల్ల రైతులు నకిలీ ఎరువులు, కల్తీ విత్తనాల వల్ల నష్టపోయే అవకాశం ఉండదు. పల్నాడు జిల్లాలో అన్ని పంటలు కలిపి 6,83,638 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా, 5,45,169 ఎకరాల్లో ఈ ఏడాది పంటలు సాగు చేశారు. ఏటా ఒకే రకమైన విత్తనాలు వేయడం, భూసార ఫలితాలకు అనుగుణంగా ఎరువుల వినియోగం లేకపోవడం, సంప్రదాయ సాగు పద్ధతులను ఆచరిస్తుండడం వల్ల దిగుబడులు పెరగడం లేదు. ముఖ్యంగా ఏటా భూసార పరీక్షల కోసం వేల సంఖ్యలో మట్టి నమూనాలు సేకరిస్తున్నా వాటి ఫలితాలు క్షేత్ర స్థాయిలో రైతులకు చేరడం లేదు. పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఏడు అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో ల్యాబ్‌కు రూ.55 లక్షలు చొప్పున ప్రభుత్వం రూ.3.85 కోట్లు మంజూరు చేసింది. పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్లలో ఇప్పటికే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. సత్తెనపల్లిలో నిర్మాణం పూర్తయి చివరి దశలో ఉంది. విద్యుత్ సౌకర్యం కలిపిస్తే ఇది ప్రారంభోత్సవం కానుంది. మాచర్లలో భవన నిర్మాణ దశలో ఉంది. ఒక్కో ప్రయోగశాలలో ఒక ఏవో, ఇద్దరు సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉంటారు. ఆయా నియోజకవర్గాల పరిధిలో రైతులు మట్టి నమూనాలు తెచ్చి నేరుగా పరీక్షించుకోవచ్చు. ఇప్పటివరకు వ్యవసాయ అధికారులు (ఏవో) ఆయా మండలాల్లో నచ్చిన దుకాణంలో ఎరువులు, పురుగు మందుల నమూనాలను నామమాత్రంగా మాత్రమే తెచ్చి పరీక్షలకు పంపేవారు. ఇకపై ఆన్‌లైన్‌లోనే ఏఏ దుకాణం నుంచి ఏయే ఎరువు, ఏ పురుగు మందు నమూనా సేకరించాలో ఉన్నత స్థాయిలోనే నిర్ణయిస్తారు. వాటికి అనుగుణంగానే నమూనాలు తీయాలి. దీనివల్ల ఎరువులు, పురుగు మందులు, విత్తనాల నాణ్యత తెలుసుకోవడంలో పారదర్శకత పెరుగుతుంది.

అన్ని హంగులతో అగ్రి ల్యాబ్ నిర్మాణం



రైతులకు నియోజకవర్గస్థాయిలోనే ప్రయోగశాల అందుబాటులో ఉండాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ క్రమంలో రూ.55 లక్షలతో ల్యాబ్ నిర్మాణం చేపట్టారు. అన్ని హంగులతో ఏర్పాటు చేసి విత్తనాల దగ్గర నుంచి ఎరువులు, పురుగు మందులు, మట్టి పరీక్షలు అన్నీ ఇక్కడే చేసేందుకు అవకాశం ఉంది. సత్తెనపల్లిలో త్వరలోనే అగ్రిటెస్టింగ్ ల్యాబ్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

– ఎస్.శ్రీధర్‌రెడ్డి, ఏడీఏ, సత్తెనపల్లి

వ్యవసాయ కళాశాలకు అంతర్జాతీయ ఖ్యాతి



ప్లాటినం లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు, అధికారులు

- రూ.వేల కోట్ల ఆదాయం సృష్టించిన బీపీటీ 5204 వంగడం
- జాతీయ స్థాయి ర్యాంకుల సరసన బాపట్ల కళాశాల
- విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి



బీపీటీ 5204 పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న వైస్‌చాన్సలర్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి

బాపట్ల: బాపట్ల వ్యవసాయ కళాశాలలో సృష్టించిన బీపీటీ–5204 వరి వంగడం అంతర్జాతీయ ఖ్యాతిని గడించడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా రైతులకు సంవత్సరానికి వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తోందని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు కళాశాల డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వీసీ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో 11వ స్థానంలో నిలిచి బోధన, పరిశోధన, విస్తరణలో ప్రత్యేక స్థానాన్ని సాధించిందని తెలిపారు. దేశం మొత్తం రూపొందించబడుతున్న వరి వంగడాల్లో 1/3 వంతు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయమే సృష్టిస్తోందన్నారు. గ్రామీణ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ ఈ ఉత్సవం తొలుత ఎడ్ల బండ్లపై సంప్రదాయ కేరళ వాద్యబృంద మేళతాళాలతో ఊరేగింపుగా ప్రారంభమైంది. భరతనాట్యం, విద్యార్థుల గ్రామీణ కోలాటాల నడుమ వీసీ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల వ్యవసాయ సంబంధిత ప్రదర్శనశాలలను ప్రారంభించారు. పెవిలియన్ వద్ద జరిగిన బహిరంగ సభలో రికార్డ్ స్థాయిలో 1200 మందికి పైగా పూర్వ విద్యార్థులు ఈ కళాశాలతో తమకు గల అనుబంధాన్ని ఆత్మీయంగా పంచుకున్నారు. వీసీ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి రైతు విగ్రహం వద్ద ప్లాటినం జూబ్లీ పైలాన్‌ను, బీపీటీ–5204 పైలాన్‌ను ఆవిష్కరించారు. పైలాన్ వద్ద నుంచి పరేడ్ ఆఫ్ ప్రైడ్ రెట్రోవాక్‌ను మేళతాళాలతో నిర్వహించారు. 1975 సంవత్సర పూర్వ విద్యార్థులు 75 కొబ్బరిమొక్కలు నాటి సరికొత్త కొబ్బరి తోటను ప్రారంభించారు. పలువురు పూర్వ విద్యార్థులు నూతన అతిథి గృహ నిర్మాణానికి విరాళాలు అందజేశారు. అత్యంత అట్టహాసంగా ప్రారంభమైన అమృతోత్సవంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామారావు, వ్యవసాయ డీన్ డాక్టర్ ఎ.ప్రతాప్ కుమార్‌రెడ్డి, రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.ప్రశాంతి, విస్తరణ డైరెక్టర్ డాక్టర్ పి.రాంబాబు, విద్యార్థి విభాగం డీన్ డాక్టర్ పి.సాంబశివరావు, కమ్యూనిటీ సైన్స్ డీన్ డాక్టర్ సీహెచ్ చిరంజీవి, అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ ఎ.మణి, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కోన రఘుపతి, పూర్వ అసోసియేట్ డీన్లు తదితరులు పాల్గొన్నారు.

భద్రత పాటిద్దాం.. ప్రమాదాలు నివారిద్దాం

- జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎస్పీ



ర్యాలీకి పచ్చజెండా ఊపుతున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, రవాణాశాఖాధికారులు

నరసరావుపేట: రహదారి భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అన్నారు. జిల్లాలో 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం టుటౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి మల్లమ్మ సెంటర్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు హెల్మెట్లతో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. తాను కూడా హెల్మెట్ ధరించి స్వయంగా టువీలర్ నడుపుతూ రవాణా శాఖాధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జరుగుతున్న ప్రమాదాల్లో అరవై శాతం మంది టువీలర్‌పై ప్రయాణించే వారే ఉంటున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి రక్షణ ఉంటుందన్నారు. రోడ్డు నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి టీకే పరంధామరెడ్డి, డీఎస్పీ సి.విజయ్‌భాస్కర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణప్రసాద్, రాంబాబు, శ్రావ్య, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 572.20 అడుగుల వద్ద ఉంది. ఇది 262.0922 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 10,120, ఎడమ కాలువకు 6,478, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 29,763, ఎస్ఎల్‌బీసీకి 2,400, వరద కాలువకు 320 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 49,054 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 49,054 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 844.80 అడుగుల వద్ద ఉంది. ఇది 69.7540 టీఎంసీలకు సమానం.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవజ్ఞులైన స్త్రీ/పు॥ లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు. ✆ 9297309612, 9847807270.

EDUCATION

SPOKEN ENGLISH

■ కేవలం 30రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్‌తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. హోమ్ ట్యూషన్స్ చెప్పబడును. నలంద కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. సెల్ : 9440181408, 7780618807

REAL ESTATE

■ 1సెంటు 30వేలు, 1చ॥గ॥ 610రూ. 25సెంట్ల భూమిలో 100 ఎర్రచందనం మొక్కలతో కేవలం 7.50 & 8.50లక్షలు మాత్రమే పట్టాదారు పాసు పుస్తకం కూడా కలదు. 10సం॥లకు వ్యవధిలో సుమారు కోటి రూపాయలపైనే ఆదాయం. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సం॥ 9908188888

■ గుంటూరు పరిసర ప్రాంతాలలో రోడ్డు పోటు ఉన్న ప్లాట్లు కొనబడును. మార్టిగేజ్‌లోన్స్, హౌస్ లోన్స్, హౌస్ ప్లాన్స్ ఇప్పించబడును. హౌస్ కన్‌స్ట్రక్షన్ కూడా చేయబడును ✆ 9848275714

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి, కల్పతరువు లాం, చలపతి, సాయిటి, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ 9492770739

■ హైదరాబాద్ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, రాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలో ఇళ్ళు, స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ సంప్ర: 6281494079

■ గుంటూరు, గోరంట్ల, లాం పరిసర ప్రాంతాలలోని ఇళ్ళు, స్థలములు, అపార్ట్‌మెంట్లు, జనచైతన్య GPR, ఉడా అప్రూవల్ ప్లాట్లు మీ ప్లాట్లు తెలియక పోయిన అ/కొ సంప్ర॥ 9441065439

■ గుంటూరులో గోరంట్ల చుట్టుప్రక్కల ఇన్నర్‌రింగ్ రోడ్ భాష్యం స్కూలు చుట్టుప్రక్కల జనచైతన్య & ఇతర వెంచర్‌లలో ప్లాట్లు స్థలములు అమ్మదలచిన /కొనదలచిన సంప్ర: కె. విజయ. 9169446789

■ నరసరావుపేట మున్సిపాలిటీ దగ్గరలో DTCP అప్రూవల్ L.P.No: 09/2017/G ఓపెన్ ప్లాట్స్ కలవు. సెంటు 2లక్షలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ & సులభ వాయిదా పద్ధతి 8827894789

FLAT FOR SALE

■ గుంటూరు శ్యామలానగర్ 4వలైను సాయినదన్ అపార్ట్‌మెంట్ నందు 1వఫ్లోర్ తూర్పుఫేసింగ్ 1000Sft రీమోడల్, ఫ్లాట్ నెం.4 కారు పార్కింగ్‌తో అమ్మబడును ✆ 9885791146

■ 2BHK 1000.Sft Flat for Sale 1st Subbamma Residency, Bosu Bomma Centre, Venigandla (V), Price: 21.50 L. 9502006419, 9346928358

■ 3 B/R Flat East face 2270 Sft, Full Finshed ready to occupy, Ratnagiri colony, 1st line, Near Reliance mart, Guntur ✆ 9100029529

■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ వాస్తు ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ఫేస్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8309718958

■ గుంటూరు సిటీ S.V.N. కాలనీ (వైష్ణవి నగర్) 1685 Sft, All 3 BHK, East/West ఫేసింగ్, Ready to occupy ఫుల్లీ ఫినిష్డ్ ప్రీమియం ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. తేజ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారి ప్రాజెక్ట్. ✆ 8309718958

FOR SALE

■ గుంటూరు సిటీ, ఏటుకూరు రోడ్డు, బి.బి.నగర్, 1వలైను నందు 200గ॥ రేకుల ఇల్లు (రిజిస్ట్రేషన్ భూమి) స్థలము ధరకే, చ॥గ॥ 19,500/- మాత్రమే. 9441249487, 9394107616

HOUSE FOR SALE

■ గుంటూరు నగరంపాలెం KKR పంక్షన్ హాల్ వెనుక లైనులో 200 చ॥గ॥లో 2 అంతస్తుల బిల్డింగ్ అన్ని సౌకర్యాలతో ఇల్లు అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 6304678392, 9398847386

■ గుంటూరు నల్లపాడురోడ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో పడమర ఫేసింగ్ 37×77 కొలతలు గల 316 చ॥గ॥లలోని ఇల్లు(H.No.HIG.111) అమ్మబడును. 9440247076

■ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో యాక్టిగ్లోబల్ స్కూల్‌కి దగ్గరలో 144చ॥గ॥ ఇండిపెండెంట్ హౌస్ అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలదు. 9966666034, 7396704509

■ గుంటూరు లాలాపేట పెద్ద మసీదు వద్ద 110 చగ॥ పడమర ఫేసింగ్ ఇళ్ళు, 60చగ॥ ఉత్తరం ఫేసింగ్ ఖాళీస్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ ✆ 9182513352

■ SVN కాలనీ Extn., తారకరామానగర్ '0' లైను, జయంతినగర్ 1వ లైనులో 380 చ॥ గ॥ (40×76), సెల్లార్ బెడ్ రూమ్స్‌లు ఫ్లోర్స్ కట్టిన బిల్డింగ్ అమ్మకమునకు కలదు.2.40 Crore సంప్ర॥ 94415 03588.

LAND FOR SALE

■ గుంటూరు ఆటోనగర్ ఫేస్ 1 & 2 SBI బ్యాంక్ దగ్గర ప్లాట్ నెం. 290 నందు 300 గజాల స్థలములో అందులో 150గ॥ల రేకుల షెడ్ నిర్మించిన 20HPకరెంట్ కలిగి 300గ॥ స్థలం అమ్మబడును ✆ 9177112423

■ రేణంగివరం జాగర్లమూడివారిపాలెం గ్రామాల మధ్యలో నేషనల్ హైవే ప్రక్కన 1/2 లేదా 1 ఎకరా స్థలం (కమర్షియల్ ల్యాండ్) అమ్మబడును ఆసక్తికలవారు కాంటాక్ట్ పాత పొగాకు కంపెనీ శ్రీరామ్ వే బ్రిడ్జి ఎదురు, రేణంగివరం ✆ 77021 38324, 96188 99078

PLOT FOR SALE

■ తెనాలి టౌన్ అమరావతి షాట్స్ ఉడా కాలనీ లోని MIG-35 ప్లాటు ఖాళీస్థలం 290చ॥గ॥ గజాల సౌత్ వెస్ట్ కార్నర్ బిట్ అమ్మకమునకు కలదు ✆ 7780770017

■ నరసరావుపేట కలెక్టర్ ఆఫీసుకు అతి దగ్గరలో మెయిన్‌రోడ్డుకు ఆనుకొని ఉన్న ఏకైక DTCP అప్రూవ్‌డ్ లేఅవుట్ (LP No 29/2022/G) KK గ్రీన్ సిటీ నందు 4 సెంట్లలో 13 యూనిట్ల కట్టుబడితో ఇండిపెండెంట్ ఇళ్ళు కేవలం 32 లక్షలలో అమ్మకానికి కలవు. కాల్: 7036661159

OLD BUILDING

■ పాతబిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు, పగల కొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప ఐరన్ కొనబడును, సెల్లార్‌లతీయబడును ✆ 8639394993

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

VILLAS FOR SALE

■ గుంటూరు సిటీ ఇన్నర్‌రింగ్‌రోడ్ ఇన్నర్ స్పైస్ రెస్టారెంట్‌కి దగ్గర 150 చ॥గ॥ల లో లగ్జరీ డూప్లెక్స్ విల్లాస్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9393789444

SHOP FOR SALE

■ షాపు అమ్మకమునకు (17x28) తూర్పు ఫేసింగ్ GTరోడ్ రిమీవ్యాలీ హోమ్స్ మరియు (10x11) షాప్స్ అద్దెకు/అమ్మకానికి కలవు. సంప్ర: 9912345688

TOLET

■ 2BHK (East Facing) Flat No.101, Kalyan Anjaneya Residency, 2/1, Brodipet, Guntur. Cell: 9866320410

■ చిలకలూరిపేటరోడ్, మయూరి నందన్ లో 1st ఫ్లోర్, 3bhk, N-E/F, ఫుల్ వుడ్ వర్క్, అన్ని వసతులతో అద్దెకు కలదు. 9354289136

■ 11,000/- Rent 3BHK Flats (1700Sft) Cup Boards car Parking all amenites Tenali Road Flyover, Mangalagiri Employees only. Cont: 9618258119

TOLET COMMERCIAL

■ గుంటూరు విద్యానగర్ 1వలైను ఎక్స్‌టెన్షన్‌లో ING వైశ్యా బ్యాంక్ కాలనీ, భాష్యం బ్లూమ్స్ క్యాంపస్ ఎదురు, G+3 ప్రతి ఫ్లోర్ 1800చ॥అ॥ల విస్తీర్ణము కలిగిన బిల్డింగ్ గవర్నమెంట్ ఆఫీసులకు, కార్పొరేట్ ఆఫీసులకు, స్కూల్స్ కాలేజీలకు మరియు కమర్షియల్ కొరకు మొత్తంగా గాని లేదా విడివిడిగా గాని అద్దెకు ఇవ్వబడును. ✆ 9000474569

LEASE

■ Warehouse Available for Lease near Lanchester Road, Guntur, 16000 Sft. Space Situated on 7000 Sq. yards Land. Cont.: 8790205228.

SERVICES

ఆయుర్వేదాలయం

■ అన్ని రకముల మందులు, కీళ్ళ నొప్పులు, ఉబ్బసం, చర్మ వ్యాధులు, పైల్స్, మధుమేహం, సెక్స్ సమస్యల ప్రభావవంతమైన ఫలితం, వాజీకరణం. డా॥ అశోక్ త్రిపాఠి-సెల్: 7738897455

ASTROLOGY

■ Numerology & Astrology : new born baby names, C-Section timing, Shop names, vehicle no's, Marraige compatability, student education. Cont ✆ 9392760617

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్ 4-1/2;6-1/2;7"& 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా; L.V.R క్లబ్‌ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183887

BUSINESS OFFER

■ We Super Stockist of FMCG Products of Masalas & Deserts is looking for District wise Distributors in TS & AP. www.mleps.in Cont: 70329 43367

■ Royal Paradise, Naidu Gari Biryani offering franchises in Guntur at lowest prices. Interested can Contact: 7799648888.

CHANGE OF NAME

■ I, Mohammad Hafsa Residence at D.No. 15-8-167/1, 3rd line, Jakir Hussain Nagar, Old Guntur, Guntur, AP. My name has been changed from Pusukuri Pavani (Old Name) to Mohammad Hafsa (New Name) hereafter my name known as Mohammad Hafsa for all purposes

GOLD FINANCE

■ శ్రీనివాస్ గోల్డ్ కంపెనీ : బంగారం కొనబడును బ్యాంకులు, ముత్తూట్, ఏ ఇతర సంస్థలోనైన వున్న బంగారం విడిపించి ఆ రోజు మార్కెట్ రేటు ప్రకారం కొనబడును. సంప్ర॥ 8106615807

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76506 91999.

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ డైరెక్ట్ కుల, కట్న పట్టింపు లేదు. B.Tech, 5'9", జాబ్ చేస్తున్న వరునికి విడో, లేటు, ఒంటరి, డైవర్స్ 35-55 సం॥ల వయస్సున్న వధువు కావలెను. నో బ్రోకర్స్. ✆ 9553354288

OLD AGE HOME

■ Tanmayee ఓల్డేజ్‌హోం, విజయవాడ, వృద్ధులు, అనారోగ్యముతో ఉన్నమీకుటుంబసభ్యులను మా హోంలో మాకుటుంబసభ్యులవలే చూసుకుంటాం. 8897730222, 7093911010, 8573000987.

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ: 5 సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. 8978872824, 9848131213

WANTED

■ వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. వసతి మరియు భోజనం కల్పించబడును. జీతం పనిబట్టి 10,000 నుండి 13,000 వరకు ఇవ్వబడును. మాస్టర్ మైండ్స్, 3/11, బ్రాడీపేట, గుంటూరు. 8008558088

■ వాచ్‌మెన్ నైట్ డ్యూటీ చేయుటకు గుజ్జనగుండ్ల సెంటర్ దగ్గర 45సం॥లోపు వ్యక్తి కావలెను. ఫ్యామిలికి వసతి కల్పించబడును. ఫోన్ : 9866223838

■ ప్రముఖ కామర్స్ విద్యాసంస్థ శ్రీమేధా కాలేజ నందు పనిచేయుటకు జూనియర్ లెక్చరర్స్: మాథ్స్ M-1, F-1, అకౌంట్స్ M-1, ఇంగ్లీష్ M-1, F-1, వార్డెన్స్ M-1, F-1, టెలికాలర్స్ F-4, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M-2 కావలెను. 9248746001

■ Old Age మనిషి దగ్గర నైట్ డ్యూటీ చేయుటకు 45సం॥లోపు వ్యక్తి గుంటూరు బృందావన్ గార్డెన్స్ సెంటర్ దగ్గర పనిచేయుటకు కావలెను. వసతి కల్పించబడును. 7036251234

■ ప్రముఖ కంపెనీ నందు చిలకలూరిపేటలో పని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 7th-డిగ్రీ (పాస్/ఫెయిల్) వయస్సు 30సం॥లోపు జీతం: 12-30వేలు. 8959937053, 8555013927

■ గుంటూరు & తెనాలి నందు గల ప్రముఖ కళాశాలలో పనిచేయుటకు లేడి టెలికాలర్స్ & లేడి కంప్యూటర్ ఆపరేటర్స్ & MLT బోధించుటకు ఫ్యాకల్టీ కావలెను. 9182173359, 888593977

■ బార్ & రెస్టారెంట్లో పనిచేయుటకు P/T, F/T వెయిటర్లు, సప్లయర్స్, వంట మాస్టర్లు, లిక్కర్ బాయ్స్ కావలెను. రూం+భోజన వసతి సౌకర్యం కలదు. సంప్ర॥ 9573271161, 8143198938

■ అమరావతిరోడ్ నగరాలులోని భారతి పెట్రోలు బంక్ నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్ M/F & AIR బాయ్స్ కావలెను. సంప్ర॥ 8341780560

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేల వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9058509598

■ లక్ష్మీ బ్యూటీ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ బేసిక్ అడ్వాన్స్, హైటెక్ డిప్లొమా కోర్సులు అతి తక్కువ ఫీజుతో నేర్పించి సర్టిఫికేట్ ఇవ్వబడును (స్త్రీలకు మాత్రమే) అమరావతిరోడ్డు, గుంటూరు ✆ 8309226522

■ కారు డ్రైవర్ కావలెను. Age: 25-35 అనుభవం : 2-5 సం॥ మంచి జీతము సంప్ర॥ ✆ 9769434567

■ గుంటూరులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పని చేయుటకు బాయ్స్, గర్ల్స్, హాస్టల్ వార్డెన్స్ కావలెను. జీతం:10000(వసతి+భోజన సదుపాయలు కలవు) మరియు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం:12000-15000(TA+DA) ఇవ్వబడును ✆ 8886216143, 9493238764

■ గుంటూరు సిటీలోని ప్రముఖ టెలికాలింగ్ ఆఫీసు నందు వర్క్ చేయుటకు సీనియర్ టెలికాలర్స్ కావలెను. (జీతం:15000) అర్హత:డిగ్రీ ఆపైన. సంప్ర॥ ✆ 9292909090

■ గుంటూరు సిటీలోని 8గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీగార్డులు కావలెను. అ:10th ఆపైన, జీ:11059/-(26రో॥ by hand), PF-3042/-ESI-507/- ✆ 7731864444, 7780436897

■ గుంటూరు, సత్తెనపల్లి, నరసరావుపేట, వినుకొండ బాపట్ల, చీరాల, తెనాలి ఏరియాలలో ప్రముఖ సంస్థలో ప్రమోటర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్టులు, M/F కావలెను.మంచిజీతం ✆ 7386866833, 9290899999

■ Vacancies in Manufacturing Company at Auto Nagar, Guntur. Priority for Married Women Candidates. Qual: B.Tech (Except Civil) Send Resume to rao@vasthi.com. Contact: 9063183834

■ శ్రీ బాలాజీ హోమ్ అప్లయన్సెస్ నందు పని చేయుటకు టూ వీలర్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. Qul:10th +, జీతం: 20,000/- 8179243779

■ తాడికొండ, సంజూరు, కొప్పరావూరు, పెదకాకాని, ఆటోనగర్, గుంటూరు సిటీలలో 12గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్‌కావలెను.అ:10th,ఇంటర్, ఎత్తు:5.6, వ:25-45సం॥ జీతం:12000-14000, హౌస్ కీపింగ్‌కు లేడీస్ కావలెను.8గం॥-8000 ✆ 7989846468

■ గుంటూరులోని కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం ఉన్న అకౌంటెంట్ కావలెను. హౌసింగ్ కన్‌స్ట్రక్షన్‌లో అనుభవమున్న సూపర్ వైజర్ & సైట్ ఇంజనీర్ కావలెను ✆ 9248199399, 9246485998

■ నర్సులు (ANM, GNM) వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా పనిచేయుటకు కావలెను. భార్యభర్తలకు ఉచిత వసతి కల్పించబడును. యర్రాస్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 9398281363, 9618655448, 9490025227

■ Wanted female B.Pharmacist, D.Pharmacist 8 hours shift and experience Lady Computer operator, GNM, ANM Nursing staff ✆ 8498999939, 9848992600

■ We are looking for experienced 3DS Max Interior designer with experience at Lakshmipuram, Guntur ✆ 9848924000

■ Joy & Shine Wellness center నందు వర్క్ చేయుటకు P/T, F/T కో-ఆర్డినేటర్స్ కావలెను. Age: 18+, Sal : 6000-15000 ✆ 9959651412

■ మా ఫార్మసీ నందు పనిచేయుటకు క్రొత్తవారు అనుభవం గలవారు కావలెను. జీ: 7,000-15,000/-అట్రిమ్స్ కార్పొరేట్ ఆఫీస్, నగరంపాలెం,గుంటూరు. 7799486677, 7799789599

■ గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, MPHW, GNM (Female) నర్సింగ్ స్టాఫ్ (వసతి కలదు) ఆయాలు, PRO's, 10th పాస్ అయిన యువకులు & లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. 9177258579

■ Wanted Teachers Pre Kg to 2nd Academic Incharge, Fluency in English is Must. Montessori School, Guntur. 8121400100

■ Wanted Female Computer & Operator with good typing speed and good tele calling skills for lady telecalelrs for an educational consultancy. Qul: BTech, Sal:upto 15K ✆ 9951335353

■ గుంటూరు,4/2, బ్రాడీపేటలోని ప్రముఖ గోల్డ్ షోరూం వారికి జ్యూయలరీ సేల్స్‌లో 3-4 సంవత్సరముల అనుభవం ఉన్న సేల్స్‌మెన్స్ మరియు హెల్పర్స్ (M) కావలెను. 88855 38983

■ స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమి (నగరాలు కావేరి హోటల్ రోడ్డు) నందు పనిచేయుటకు బ్యాడ్మింటన్ కోచ్‌కావలెను. జీతం: 14,000/-. ఉ 5 -10, సా 5-11 సంప్ర॥ 8074923394

■ గుంటూరులో పనిచేయుటకు యువతి / యువకులు కావలెను. జీతం: 10,000/- + కమిషన్ + పెట్రోల్. సంప్ర॥ 9154341635

■ విశ్వనాథ్ స్టూడియోలో వర్క్ చేయుటకు ఫొటో ఫ్రేమ్ వర్క్స్ మరియు హెల్పర్స్ కావలెను. 7వలైను మెయిన్ రోడ్డు అరండల్‌పేట, గుంటూరు. సంప్ర॥ 8888649439

■ గుంటూరులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు డ్రైవర్స్, సూపర్‌వైజర్స్, లేడీ టెలికాలర్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 9888804848, 9703777458

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతా రీజెన్సీ నందు పని చేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను. రుబ్బింగ్, మెయింటెనెన్స్, ఆర్డర్ టేకర్స్ (వెజ్ & నాన్‌వెజ్), రెస్టారెంట్ వెయిటర్స్ (వెజ్ & నాన్‌వెజ్), స్టోర్ కీపర్స్, వాష్, ప్యాంట్రీ మరియు హౌస్ కీపింగ్ బాయ్స్ వెంటనే కావలెను. సంప్ర॥ హోటల్ గీతా రీజెన్సీ, 4/1, అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9866819730

■ గుంటూరులోని ప్రముఖ కళాశాల నందు పని చేయుటకు స్పోకెన్ స్కిల్స్ ట్రైనర్, అనుభవజ్ఞులైన లేడి వార్డెన్స్ కావలెను. 9010455596, 9666777060

■ నంబూరులోని శ్రీమతి శనగల ప్రమీల జూనియర్ & డిగ్రీ కాలేజీ నందు పనిచేయుటకు ఇంగ్లీష్, Sanskrit, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కామర్స్,ఎకనామిక్స్,సివిక్స్‌సబ్జెక్టులు బోధించుటకు స్టాఫ్ M/F కావలెను ✆ 9440447967

■ ప్రముఖ ట్రాక్టర్ షోరూమ్‌లో వ్యవసాయ పనిముట్లు మార్కెటింగ్ చేయుటకు గుంటూరు, తెనాలి, మంగళగిరి, సత్తెనపల్లి ఏరియాలలో పనిచేయుటకు సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ &కంప్యూటర్‌ఆపరేటర్స్ కావలెను ఆకర్షణీయమైనజీతం+ ఇన్సెంటివ్స్ ✆ 7995078158

■ గుంటూరులోని ప్రముఖ యాడ్ ఏజెన్సీ నందు చేయుటకు కొరల్‌డ్రా, ఫొటోషాప్ డిజైనర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 9888597775

■ మారం వెంకారెడ్డి రియల్ ఎస్టేట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు నందు పని చేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం కలిగిన Marketing Managers కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెం: ✆ 80744 32717, 98490 00978

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్స్ కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ ప్రకాశం జిల్లా కనిగిరిలోని ఒక ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు ఇంగ్లీష్ (8th వరకు), మాథ్స్ (8thవరకు) రెసిడెన్షియల్ టీచర్లు, వార్డెన్లు (Male & Female) మరియు వాచ్‌మాన్ కావలెను. సంప్ర॥ ✆ 98510 56560, 84669 50898

■ వావిపల్లి దగ్గర, సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు అర్జంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచిజీతం ఫ్రీరూం క్యాంటీన్ మీల్స్ 18 రూ. ✆ 84648 35928, 63044 88636

■ Vij శ్రీనిధి హోంకేర్ నందు పనికి ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు బేబికేర్, ఇంటి/వంట పనికి స్త్రీ / పు॥లు కావలెను. జీతం : 13-50k, రూం+మీల్స్, ఫోన్ : 8515019926, 7989776851

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం, జీ. 18k ఏజెంట్ కమీషన్ 3k ఫోన్ : 9640259888, 9640198899.

■ అంజన్న హోమ్‌కేర్ పెద్దవారికి పేషెంట్ కేర్/ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో Hyd. Ph: 9966568882, 9963489661

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901

■ RC డ్రైఫ్రూట్స్ & స్పైసెస్ షాప్ నందు లేడీస్ స్టాఫ్ కావలెను, అర్హత 10th, బ్రిష్ట నగర్ మెయిన్ రోడ్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు. ఫోన్ : 9885563066, 9505280446.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 8573833520, 9059833520

■ BAJAJ ALLIANZ జనరల్ ఇన్సూరెన్స్ కం॥లి॥ నందు ఏజెన్సీ మేనేజర్లు-2 (M) గుంటూరు బ్రాంచ్ నందు పనిచేయుటకు కావలెను. Q:M.B.A, జీ॥15-25 K. ✆ 8801841831.

■ గుంటూరు జిల్లాలో ప్రముఖ ఫైనాన్స్ Recovery సంస్థ నందు పనిచేయుటకు ఆసక్తి గల యువకులు(M)కావలెను. Male కలెక్షన్ & రేపో ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q:10th-డిగ్రీ, వం॥ ✆ 79970 01774, 7989654789, వాట్సాప్:7799111098

■ Wanted Teachers for 6th to 10th N.S Spoken English & PET at Addanki ✆ 92907 52598, 97011 47680.

■ చిలకలూర్ లోని మా కంపెనీ నందు పనిచేయుటకు ITI మెకానిక్ కావలెను. జీతం: 20 వేలు, మరిన్ని వివరాలకు సంప్ర: 9000889258, 7013319098.

■ మార్టూరు శ్రీశారదానికేతన్ పబ్లిక్ స్కూల్ నందు మేల్‌వార్డెన్ ఆఫీస్ సెక్రటరి (కంప్యూటర్ నందు అనుభవం) IT M.Com కంప్యూటర్ టీచర్, వంట మనిషి హెల్పర్(OC) కావలెను. ✆ 8500144199, 9100463624

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646.

■ మీ ఇంటి వద్దనే ఉంటూ మా కంపెనీ వ్యాపార ప్రకటనలు SMS చేయుటకు స్త్రీ / పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్: 72074 45296

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97034 67843
97030 13015
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వవలసిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

యల్లమంద బ్రిడ్జి వద్ద ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ శివశంకర్
- పనులు వేగవంతం చేయండి

నరసరావుపేటరూరల్: కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా యల్లమంద వద్ద బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ తెలిపారు. యల్లమంద వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను శనివారం ఆయన పరిశీలించారు. తక్కువ సమయం ఉన్నందున పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే అవకాశం లేనందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

యల్లమంద బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులకు, ప్రభలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా యల్లమంద వద్ద బ్రిడ్జి వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

మండలంలోని యల్లమంద గ్రామం వద్ద వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఫిబ్రవరి 18వ తేదీన మహాశివరాత్రిని పురస్కరించుకుని కోటప్పకొండలో నిర్వహించే తిరునాళ్లకు వచ్చే యాత్రికులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అధికారులను ఆదేశించారు. కొండకు వచ్చే వాహనాలు యల్లమంద రోడ్డు, కొండ నుంచి తిరిగి వెళ్లే వాహనాలు పమిడిమర్రు రహదారిని వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ రాజానాయక్, జెడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, సర్పంచ్‌లు వెన్నపూస నాగిరెడ్డి, మేకల మురళీ, పొదిలే ఖాజ, మాజీ ఎంపీపీ తస్నీరు శ్రీనివాసరావు, మట్లా లింగారెడ్డి, ముక్కువెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

- విద్యార్థులకు పోటీలు నిర్వహించాలి
- అధికారులను ఆదేశించిన డీఆర్వో వినాయకం



నరసరావుపేట: జిల్లాలో ఈనెల 25న 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.వినాయకం ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల నిర్వహణపై ఆయా శాఖల జిల్లా అధికారులు, కళాశాల ప్రిన్సిపల్స్, ప్రభుత్వ పాఠశాలల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా అన్ని రెవెన్యూ డివిజన్, మండల, పోలింగ్ బూత్ అధికారులు అంతా తప్పనిసరిగా అన్ని బూతుల్లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలన్నారు. వీటితో పాటుగా ఆయా కళాశాలలు, స్కూల్స్‌లో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, వకృత్వ పోటీలను నిర్వహించి గెలిచిన వారిని మండల, డివిజన్ స్థాయిలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి 25న జిల్లా కేంద్రంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇక్కడ గెలుపొందిన వారిని అంతర్ జిల్లాల స్థాయిలో పోటీలను నిర్వహించి రాష్ట్రస్థాయిలో పోటీలకు పంపుతామన్నారు. జనవరి 25 నాటికి కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున నూతనంగా ఓటరు కార్డులను పంపిణీ చేయాలన్నారు. అదే విధంగా ఎక్కువ సార్లు ఓటుహక్కు వినియోగించుకున్న వృద్ధులను సత్కరించాలని ఆదేశించారు.

■ **ఏపీ చౌక్‌బాల్ జట్ల ఎంపిక**

చిలకలూరిపేటటౌన్: క్రీడల వల్ల అనేక ప్రయోజనాలున్నాయని ఆంధ్రప్రదేశ్ చౌక్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్.సుధాకర్ అన్నారు. శనివారం ఏపీ చౌక్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాలుర, బాలికల జట్ల ఎంపికను మోడరన్ గ్రీన్ వ్యాలీ స్కూల్‌లో నిర్వహించారు. మోడరన్ విద్యాసంస్థల డైరెక్టర్ చేబ్రోలు మహేష్, స్కూల్ ప్రిన్సిపాల్ జి రాజేష్ పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
27-33-40, మొదటి అంతస్తు, గూడపల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002
ఫోన్: 0866-2571633, 2571634, E-Mail: cs8332@pnb.co.in

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

[illegible] ... సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన నాటి నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలను / హామీదారులను కోరుతూ దిగువ ఉదహరించిన తేదీలలో డిమాండ్ నోటీసులను జారీచేశారు.

రుణగ్రహీతలు/హామీదారులు సదరు బకాయి సొమ్మును సదరు నోటీసులలో తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధనలలోని నిబంధన 8తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు క్రింద సూచించిన తేదీలలో దిగువ వివరించిన **ఆస్తులపై తేది. 21-01-2023న స్వాధీనత తీసుకున్నారు.**

ముఖ్యంగా రుణగ్రహీతలకు/హామీదారులకు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులతో సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా దిగువ పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వాటి పై వడ్డీకి మరియు ఇతర ఖర్చులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం రుణగ్రహీతలకు/హామీదారులకు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

	రుణ గ్రహీతలు / హామీదార్ల పేర్లు మరియు చిరునామా
1	బ్రాంచ్ పేరు: బ్రాంచ్ ఆఫీసు: సత్తెనపల్లి (926900) ఎ) రుణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ తాళ్ళూరి జోగేశ్వర వరప్రసాద్, సంర్క్: టి. సీతా రామాంజనేయులు, డి.నెం.17-06-40, పీత [illegible], సత్తెనపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522403 (అకౌంట్ నెం. 926900ND00000028). బి) బకాయిపడిన సొమ్ము : తేది. 19-05-2022 నాటికి రూ.19,68,678/- (అక్షరాల [illegible]) + తేది. 20-05-2022 నుండి వడ్డీ, ఖర్చు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. సి) డిమాండ్‌నోటీసు తేది : 14-10-2022, డి) స్థిరాస్తి వివరములు: శ్రీమతి తాళ్ళూరి యూస్టీప్రియ గారి పేరున గల ఆస్తి. డాక్యుమెంట్ నెం.4736/2009, తేది.05-08-2009 ప్రకారం: సత్తెనపల్లి మున్సిపాలిటీ, [illegible] వీధి, బ్లాక్ నెం.1, వార్డు నెం.20, డి.నెం.20-1-1, ప్లాట్ నెం.6.7, సర్వే నెం.173/1, 175/3, 177/1లోని 194 చ॥గ॥ల విస్తీర్ణంలో నివాస ఏరియాతో ఉన్న యావత్తు భూమి మరియు భవనం ఆస్తి. హద్దులు: తూర్పు: కోసూరి రంగనాయకులు గారి స్థలం - 29.40 అ॥లు. పడమర : 28 అ॥ల వెడల్పు రోడ్డు - 28.60 అ॥లు. ఉత్తరం : హక్కుదారుల గోడ - 60.80 అ॥లు, దక్షిణం : తాళ్ళూరి వాణిశ్రీ గారి స్థలం - 60.60 అ॥లు.,
2	బ్రాంచ్ పేరు: బ్రాంచ్ ఆఫీసు: సత్తెనపల్లి (926900) ఎ) రుణగ్రహీత పేరు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ సాయి ప్రసాద్ రైస్ కార్పొరేషన్, ప్రొప్రైటర్: శ్రీ తాళ్ళూరి జోగేశ్వర వరప్రసాద్, 20-1-1, [illegible], సత్తెనపల్లి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522403. బి) బకాయిపడిన సొమ్ము : తేది.02-05-2021 నాటికి రూ.26,85,150.18 పై [illegible] + తేది. 01-05-2021 నుండి వడ్డీ, ఖర్చు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. సి) డిమాండ్‌నోటీసు తేది : 26-05-2021, డి) స్థిరాస్తి వివరములు: శ్రీమతి తాళ్ళూరి యూస్టీప్రియ గారి పేరున గల ఆస్తి. డాక్యుమెంట్ నెం.4736/2009, తేది.05-08-2009 ప్రకారం: సత్తెనపల్లి మున్సిపాలిటీ, [illegible] వీధి, బ్లాక్ నెం.1, వార్డు నెం.20, డి.నెం.20-1-1, ప్లాట్ నెం.6.7, సర్వే నెం.173/1, 175/3, 177/1లోని 194 చ॥గ॥ల విస్తీర్ణంలో నివాస ఏరియాతో ఉన్న యావత్తు భూమి మరియు భవనం ఆస్తి. హద్దులు: తూర్పు: కోసూరి రంగనాయకులు గారి స్థలం - 29.40 అ॥లు. పడమర : 28 అ॥ల వెడల్పు రోడ్డు - 28.60 అ॥లు. ఉత్తరం : హక్కుదారుల గోడ - 60.80 అ॥లు, దక్షిణం : తాళ్ళూరి వాణిశ్రీ గారి స్థలం - 60.60 అ॥లు.,

తేది : 21-01-2023, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
27-33-40, మొదటి అంతస్తు, గూడపల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002,
ఫోన్ : 0866-2571633, 2571634, E-Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచినబడ్డ/ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా/భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు రుణగ్రహీత(లు)/హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదురు దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1) రుణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: **శ్రీ యద్ల శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ హరి భాస్కరరావు, (అకౌంట్ నెం॥. 423800NC00001739)** డి.నెం.11-1201, ఐ.డి హాస్పిటల్ ప్రక్కన, నాగ శ్రీనివాస కాలనీ, 7వ లైను, నగరాలు, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522 034.బ్రాంచ్ ఆఫీస్: గుంటూరు అరండల్ పేట - 423800. డిమాండ్ నోటీసు తేది: 01-11-2021 ప్రకారం తేది.10-05-2021 నాటికి బకాయి రూ.25,38,364/- (అక్షరాల [illegible]) + తేది.01-05-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 17-03-2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 23-02-2023, సాయంత్రం 4 గం॥ల లోపు		బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-	
ఇ-వేలం తేది మరియు సమయం : 24-02-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు			
సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు		రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ యద్ల శ్రీనివాసరావు గారి పేరున గల ఆస్తి (దస్తావేజు నెం.5360/2017, తేది. 14-11-2017) : షెడ్యూలు - ఎ :- గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, గోరంట్ల గ్రామం, డి.నెం.[illegible]లోని ఎ.0.52 సెంట్లు విస్తీర్ణం గల భూమి, దీనిలో 363 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలంలో నిర్మించిన "శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ" అను పేరు గల అపార్ట్‌మెంట్ యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : [illegible] - 108.00 అ॥లు, దక్షిణం : [illegible] - 94.00 అ॥లు, పడమర : [illegible] - 89.60 అ॥లు, ఉత్తరం : 30.00 అ॥ల వెడల్పు రోడ్డు - 42.00 అ॥లు.. షెడ్యూలు - బి :- పైన తెలిపిన షెడ్యూలు -ఎ ఆస్తి 363 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 36.30 చ॥గ॥లు లేదా 30.35 చ॥మీ॥ల అవిభాజ్యపు లేదా అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో "శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ" లో 1040 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా) మొదటి అంతస్తు నందు గల ఒక ఫ్లాట్ నెం.202లో కూడా ఉన్న యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : [illegible], దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.		రూ. 27.40 లక్షలు	రూ. 2.74 లక్షలు

2) రుణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: **శ్రీ దుగ్గింపూడి శ్రీకాంత్ రెడ్డి, తండ్రి : డి. ఓంకార్ రెడ్డి, (అకౌంట్ నెం॥. 423800NC00001757)** డి.నెం.11-7, [illegible] పాలెం, నల్లపాడు, గుంటూరు - 522 005.బ్రాంచ్ ఆఫీస్: గుంటూరు అరండల్ పేట - 423800. డిమాండ్ నోటీసు తేది: 22-10-2021 ప్రకారం తేది.10-05-2021 నాటికి బకాయి రూ.25,11,923.24 పై (అక్షరాల [illegible] మాత్రమే) + తేది.11-05-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 17-03-2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 23-02-2023, సాయంత్రం 4 గం॥ల లోపు		బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-	
ఇ-వేలం తేది మరియు సమయం : 24-02-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు			
సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు		రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ దుగ్గింపూడి శ్రీకాంత్ రెడ్డి గారి పేరున గల ఆస్తి (దస్తావేజు నెం.7181/2017, తేది.30-11-2017) : షెడ్యూలు - ఎ :- గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, [illegible] గ్రామం, డి.నెం.799లోని ఎ.6.34 సెంట్లు విస్తీర్ణం గల భూమి, దీనిలో 866.21 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలంలో నిర్మించిన "[illegible] ప్లాజా" అను పేరు గల అపార్ట్‌మెంట్ యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 30 అ॥ల రోడ్డు, దక్షిణం : [illegible] గారికి చెందిన ఆస్తి, పడమర : [illegible] గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : [illegible] గారికి చెందిన ఆస్తి. షెడ్యూలు - బి :- పైన తెలిపిన షెడ్యూలు -ఎ ఆస్తి 866.24 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 43 చ॥గ॥లు లేదా 35.95 చ॥మీ॥ల అవిభాజ్యపు లేదా అనిర్దిష్టపు వాటా విస్తీర్ణంతో "[illegible] ప్లాజా" లో 1030 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియా, [illegible] మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా) మూడవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.303తో ఉన్న యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై తరువాత రోడ్డు, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : [illegible], ఉత్తరం : [illegible] ఫ్లాట్ నెం. 304కు మధ్య గల ఓపెన్ టు స్కై.		రూ. 28.50 లక్షలు	రూ. 2.85 లక్షలు

3) రుణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: **శ్రీ జంగా నాగరాజు & శ్రీ వినాయకరావు(అకౌంట్ నెం: 019500JB00001745)** డి.నెం.1-546, పోలిరెడ్డిపాలెం, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్ - 522 616. హామీదారు : శ్రీమతి జంగా సుజాత బ్రాంచ్ ఆఫీస్: స్టేషన్ రోడ్డు, గుంటూరు - 019500. డిమాండ్ నోటీసు తేది:03.04.2021. తేది.31-03-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.28,27,151.71 పై. (అక్షరాల [illegible] మాత్రమే) + తేది.01-04-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 20-11-2021

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 23-02-2023, సాయంత్రం 4 గం॥ల లోపు		బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-	
ఇ-వేలం తేది మరియు సమయం : 24-02-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు			
సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు		రిజర్వు ధర (లక్షలలో)	బయానా (ఇఎమ్‌డి) (లక్షలలో)
శ్రీమతి జంగా సుజాత గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.6347/2006, తేది:30-12-2016 ప్రకారం: చిలకలూరిపేట, పోలిరెడ్డిపాలెం, [illegible], డోర్ నెం.1-546, పురుషోత్తమపట్నం, ఓ.నెం.185/1లో 270 చ॥గ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: బజారు, దక్షిణం: జి.సుందరయ్య గారికి చెందిన ఇంటి స్థలం, పడమర: టి. శేషయ్య గారికి చెందిన స్థలం, ఉత్తరం: ఎమ్. శ్రీనివాసరావు గారికి చెందిన ఇంటి స్థలం. పైన పేర్కొన్న సరిహద్దులతో 270 చ॥గ॥ల స్థలంలో 550 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కూడిన ఆర్‌సిసి రూఫ్ భవనం జిన్నీ ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో కలదు.		రూ. 40.00	రూ. 4.00

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై' విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.24-02-2023 ఉదయం 11.00 గం॥ల నుండి మ॥2.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ibapi.in, https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/, www.pnbindia.in, వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 21-01-2023
ప్రదేశం : విజయవాడ

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్